## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. 60 వేల సంతకాలు

**- సూపర్ 6 హామీలు ఎక్కడ : ఎమ్మెల్యే విరుపాక్షి**



**ఆలూరు,డిసెంబరు 10, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సేకరించిన 60 వేల సంతకాల పత్రాలను బుధవారం రోడ్లు భవనాలు అతిథి గృహం వద్ద వాహనానికి జెండా ఊపి పంపించిన ఎమ్మెల్యే. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవవేటీకరణ చేస్తున్న తీరు ప్రజాహిత విరుద్దమన్నారు. మాజీ సి.ఎం.జగన్ ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను కాపాడేందుకు ప్రజలు విస్మృంగా స్పంధిస్తున్నారని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని విమర్శించారు. అలూరు ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణంపై కూటమి ప్రభుత్వం నేతలు చేస్తున్న ప్రచారం అసత్యమని, చిప్పగిరి మండలంలోని నగరడోన రిజర్వాయర్ పనులు 50శాతం పూర్తి అయినందున మిగితా నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. నియోజకవరర్గం అభివృద్ధికి కూటమి నేతలు ముందుకు వస్తే తాను కూడా సహాకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొలగవల్లి చిన్న ఈరన్న, అర్ధగేరి శీనప్ప, వెంకటేష్, ఉరుకుంద, సోమన్న, తుమ్మలవీడు సర్పంచ్ మల్లికార్జున, మండల కన్వీనర్ మల్లికార్జున, కిట్టు, ఆకుల ఎల్లప్ప, మాజీ ఎంపిటిసి భాస్కర్, వరుణ్,గిరి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు వద్దు.. ఆదోని ముద్దు..!



- జిల్లా కోసం ప్రాణాలైనా అర్పిస్తాం.
- జిల్లా కోసం సంపూర్ణంగా బంద్ దిగ్విజయం.



**ఆదోని / ఆదోని క్రైమ్ డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
ఆదోని జిల్లా కోసం గత దాదాపు 25 రోజులుగా జిల్లా కోసం సాధన సమితి జేఏసీ దీక్షలు ధర్నాలు చేయడం పాఠకులకు తెలిసిన విషయమే జిల్లా సాధన కోసం ఆదోనిలో సంపూర్ణంగా బంద్ చేపట్టారు ఆదోని జిల్లా కోసం పార్టీలకు అతీథంగా బంద్ చేపట్టారు. జిల్లా సాధన కోసం విద్యార్థి సంఘాల నాయకులు ప్రాణాలు అర్పించేందుకైనా సిద్ధం కానీ జిల్లా వదులుకోమని అన్నారు. జిల్లా సాధన సమితి జేఏసీ వారు మాట్లాడుతూ కర్నూలు వద్దు ఆదోని ముద్దు నినాదాలతో ధర్నా చేపట్టారు. ఆలూరు మంత్రాలయం పత్తికొండ ఎమ్మిగనూరు ఆదోని తో కలుపుకొని ఐదు మండలాలను జిల్లాగా ఏర్పాటు చేస్తే ఆదోని అభివృద్ధి చెందుతుందని గతంలో ఆదోని..





• వివరాలు 2లో

## సిఎం ఆదేశాలంటే..(లెక్క) లేదా..?

- కాసుల కోసం బెల్టు వ్యాపారులతో దోస్తీ
- కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేసినా బెల్టు షాపులు కంట్రోల్ చెయ్యడం లేదా..?
- మద్యం (మత్తులో) జోగుతూ తనిఖీలకు మంగళం
- మామూలుగా తీసుకుంటున్న జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం
- బెల్టు షాపుతో పాటు మద్యం దుకాణం సీజ్ చేస్తాం..
- జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు
- చంద్రన్న ఇటు వైపు చూడన్నా..!



**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి:**



నెలవారీగా భారీ మొత్తంలో జీతం కన్నా గీతం ఉండడంతో ఎక్సైజ్ అధికారులు లంచాల మత్తులో జోగుతున్నారనే విమర్శలున్నాయి. మద్యం విక్రయాలను బంగారు బాతుగా భావిస్తున్న పోలీసులు నెలవారీ మామూళ్లతో బెల్టు షాపుల నిర్వాహకులు చెప్పిందే వేదంగా నడుచుకుంటున్నారు. మొత్తంగా ఉమ్మడి కర్నూలు జిల్లా మద్యం వ్యాపారం అంతా బెల్ట్‌షాపుల ద్వారానే సాగుతోంది. దీంతో మద్యం ప్రియుల జేబులకు చిల్లు, ఆరోగ్యానికి తూట్లు పడుతున్నాయి. బెల్ట్‌షాపుల నిర్వహణ నిబంధనలకు విరుద్ధం కాగా, మొత్తం వ్యవస్థ ఆ దుకాణాల్లో సాగుతుందంటే జిల్లాలో ఎక్సైజ్ అధికారుల పనితీరు ఇట్టే తెలిసిపోతోంది.ఆదోని, కోడుమూరు , పత్తికొండ ముఖ్యంగా ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖ లో ఓ అధికారి నిత్యం మద్యం మత్తులో విధుల నిర్వహణ కొనసాగిస్తూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని ఎక్సైజ్ శాఖ కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేసినా జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం మాత్రం స్పందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో బెల్ట్ షాపులు పెడితే తాను బెల్ట్ తీస్తానంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాము తక్కువ ధరలకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. వైసీసీ హయాంలో కల్తీ లిక్కర్ విక్రయించి ప్రజల జేబులు గుల్ల చేశారని విమర్శించారు. దందాలు చేస్తే నాయకులైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మరి ఈ దందా వెనుక కర్నూలు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అండ దండలు ఉన్నాయని తెలిసినా చర్యలు మాత్రం తీసుకోవడం లేదంటే..? జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం కు కూడ భారీ మొత్తంలో (మామూలు) అందుతున్నాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.? సిఎం చంద్రన్న.. ఒక సారి కర్నూలు జిల్లా వైపు చూడన్నా అంటు న్నారు మహిళా సంఘాలు. ప్రభు త్వాలు మారినా.. మద్యం పాలసీ మారినా... ఎక్సైజ్ అధికారుల తీరుమారలేదు..

• వివరాలు 2లో

## ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంతోనే.. గ్రామాల అభివృద్ధి సాధ్యం..!

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**



**దేవనకొండ, డిసెంబరు 10, ప్రభాతవార్త;**
ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని బంటుపల్లి, బేతపల్లి, బండపల్లి గ్రామాల్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మతో కలిసి గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. చెల్లెలచెలిమల గ్రామాల్లో ఇంటింటికి మీ వైకుంతం జ్యోతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పరిచేందుకు తమవంతుగా కృసి చేస్తామని, తాను ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే నియోజకవర్గంలో రూ.9 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయడం జరిగిందన్నారు. రూ.32 లక్షలతో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణం చేపడుతున్నట్లు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని విమర్శించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో టీడీపీ నాయకులు కలిసికట్టుగా పనిచేసి ప్రతి ఎంపీటీసీ, ప్రతి సర్పంచ్ స్తానాన్ని కైవశం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బుజ్జమ్మ మాట్లాడుతూ పి.కోటకొండ క్రాస రోడ్డు నుంచి లక్కాసాగరం వరకు అధ్వానంగా ఉన్న రోడ్డు వేసేందుకు రూ.4 కోట్ల 70 లక్షలు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ స్కెటరీ వైకుంతం శివప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, ఎంపీడీఓ జ్యోతి, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, పీఆర్ ఏఈ ఉదయ్‌కుమార్, కర్నూలు పార్లమెంటరీ కార్య నిర్వాహక కార్యదర్శి గుండ్లకొండ రామదాసుగౌడ్, ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్, వైస్ చైర్మన్‌లు వెంకటేశ్వర్లు, ల్లెపల్లి రంగడు, టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగన్న, వెంకటస్వామిగౌడ్, రామారావునాయుడు, రాజశేఖర్‌గౌడ్, శాంతికుమార్, సర్పంచులు చిన్న రామప్ప, భాస్కర్, నాయకులు శ్రీనివాసులుగౌడ్, రాజాసాహెబ్, పురుషోత్తంగౌడ్, నాగేంద్రగౌడ్, వీరయ్య, ఉమేష్, చిట్యాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు.. నిర్మూలించాలి

- జాతీయ ప్రచారంతో ప్రజల్లో అవగాహన
- టీనేజ్ ప్రెగ్నెన్సీల నివారణకు ప్రత్యేక చర్యలు అవసరం






**కర్నూలు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఇందుకోసం ప్రారంభించిన వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 27 నుండి వచ్చే ఏడాది మార్చి 8 వరకు మూడు దశల్లో వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మొదటి దశలో (నవంబర్ 27 – డిసెంబర్ 31) విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు, కౌన్సిలింగ్, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. రెండవ దశలో (జనవరి 1 – జనవరి 31) మసీదులు, చర్చిలు, దేవాలయాల మత పెద్దలకు అవగాహన కల్పించి, 18 ఏళ్లు నిండని బాలికకు వివాహం జరిపితే చట్టపరమైన శిక్షలు తప్పవని స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. మూడవ దశలో (ఫిబ్రవరి 1 – మార్చి 8) గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల ద్వారా ఇంటింటా ప్రచారం, సమావేశాలు, మానవ హారాలు, గ్రామ సభల్లో చర్చలు జరపాలని సూచించారు. మహిళా పోలీసులు డ్రాప్‌ఔట్ బాలికలను గుర్తించి మళ్లీ విద్యలో చేర్పించేలా కృషి చేయాలని, గ్రామాల్లో మహిళా పోలీస్–బాలికల మధ్య స్నేహపూర్వక సంభంధం ఏర్పరిచి సమస్యలు నేరుగా తెలియజేసే వాతావరణం సృష్టించాలని సూచించారు. అదనంగా అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలతో కలిసి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఐసిడిఎస్ పీడీ విజయ, డిటిసి శాంతకుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జుబేదా బేగం, డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.

## కురువల సమస్యల పై.. కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ను కలిసిన ఎంపీ

**కర్నూలు డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి :**
మదాసి కురువ, మాదరి కురువ కులాలకు ఎస్సీ హోదా కల్పించి, తగిన కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు.. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంటులోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి కుల పత్రాల అవకాశ్యత గురించి వివరించి వినతి పత్రం సమర్పించారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ మదాసి కురువ, మాదరి కురువ కులాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల కోసం కురువ సంఘాలు ఎన్నో ఏళ్లుగా పోరాటలు చేస్తున్నారని, ఎస్సీ హోదా లభించకపోవడంతో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందడంలో ఇబ్బందులకు ఎదురుకుంటున్నారని మంత్రి దృష్టి కి తీసుకెళ్లాన్నారు.. దీని పై స్పందించిన మంత్రి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు..



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ.. దుర్మార్గమైన చర్యలు

- ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఉపసంహరించుకోవాలి
- నంద్యాల జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో సంతకాల సేకరణ పత్రాలు
- జిల్లా కార్యాలయానికి చేరిన కోటీ సంతకాల వినతిపత్రాల బాక్సు



**నంద్యాల, డిసెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధిః**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు నంద్యాల జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో చేపట్టిన కోటీ సంతకాల వినతిపత్రాలను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల రాంసాయి ఎన్‌క్లేవ్లోని వైసీపీ జిల్లా కార్యాలయానికి చేరడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాటా ్లడడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్న కాలంలో పేద ప్రజలకు వైద్యవిద్యను అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు 17 మెడికల్ కళాశాలలను కేంద్రం నుండి అనుమతులు పొంది వాటిలో తొలిదశలో మెడికల్ కళాశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ తరువాత రెండు కళాశాలలు పూర్తిచేశారని పులివెందులలో మెడికల్ కళాశాల పూర్తి అయి ప్రారంభించేందుకు అన్ని హంగులున్నా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతించకపోవడం శోచనీయంగా ఉందన్నారు. మంజూరైన మెడికల్ కళాశాలల్లో మిగతా 10 కళాశాలలు నిర్మాణం పూర్తిచేసేందుకు రూ.5 వేలు కోట్లు హెచ్చించాల్సి ఉండగా ఈకూటమి ప్రభుత్వం ఎందుకు నిరా ్మణ పనులు చేపట్టడంలేదో ప్రజలు గ్రహించాలన్నారు. మెడికల్ కళాశాలలు అన్ని ప్రారంభిస్తే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తుందన్న దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగానే కూటమి ప్రభుత్వం మంచి పనికి అడుగులు వేయడం లేదని విమర్శించారు. నంద్యాల జిల్లా నుండి 7 నియోజకవర్గాల్లో కోటీ సంతకాల ప్రజా ఉద్యమంతో ప్రజలుస్వచ్చదంగా 60వేల సంతకాలు చేశారని తెలిపారు. మెడికల్‌కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణ బాక్సులను ఈనెల 15న విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయానికి చేర్చి కార్య క్రమానికి వైసీపీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోటి సంతకాల వినతిపత్రాలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు రాష్ట్ర గవర్నర్‌కు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## గడివేముల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- ఫ్యాక్షన్, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచండి**




**గడివేముల, డిసెంబరు10, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలోని పోలీస్‌స్టేషన్‌ను బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు, లాకప్ గదులు పరిశలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ రికార్డులు, జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, సీసీటీఎన్ఎస్ పనితీరు, పెండింగ్ కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు అప్ టూ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహన వివరాలు, కేసుల స్థితిగతులపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అక్కడ ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్ర గలవారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్‌లో 112 టోల్ ఫ్రీ నంబర్‌కు ఉపయోగించే ట్యాబ్‌లు, వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్ఐ నాగార్జునరెడ్డి, పోలీసులు ఉన్నారు.

## కమర్షియల్ కాంప్లెక్స్‌లకు కుడా అనుమతి తీసుకోవాలి

**- కుడా ఛైర్మెన్ సొమిశెట్టి వెంకటేశ్వర్లు**

**వెల్దుర్తి,డిసెంబర్10, ప్రభాతవార్త**
ఎవరైనా సరే నూతనంగా నిర్మించుకుంటున్న భవనాలలో కమర్ ్షియల్ కాంప్లెక్స్ ఏర్పాటుచేసుకుంటే కుడా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కర్నూలు జిల్లా కుడా ఛైర్మెన్ సొమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆయన బుధవారం నూతనంగా నిర్మాణం చేస్తున్న భవనాలను వెల్దుర్తి ఇఓ లక్ష్మీనాథ్‌తో కలిసి పరిశీలించారు.అన్ని అనుమతులు ఉన్నాయా అని భవన యజమానులను అడిగి తెలుసుకున్నారు.ఇప ్పటికైనా అనుమతులు లేని వారు కుడా కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని సూచించారు.3 కంటే ఎక్కువ అంతస్థులకు వెల్దుర్తి గ్రామపంచాయతీలో అనుమతులు లేవని కుడా అనుమతులు తీసుకోవాల్సి ందేనన్నారు.ఈ కార్యక్రమంలో కుడా ,గ్రామపంచాయతీ సిబ ్బంది తదితరులు



# అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఆగదు..!

– ప్రభుత్వం కర్నూలు జిల్లాకు రూ.50 కోట్లు కేటాయించాలి



**ఆస్పరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:** అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరను ప్రభుత్వాలు కల్పించక పోతే పోరాటం ఆగదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రమైన ఆస్పరిలో బుధవారం రోడ్ల దిగ్బంధన నిరసన కార్యక్రమం జిల్లా కార్యదర్శిశ గిడ్డయ్య ఆధ్వర్యంలో బస్టాండు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు వేలాది మంది రైతులు, పార్టీ కార్యకర్తలు, ట్రాకర్లతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రోడ్లను దిగ్బంధించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతు రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లు ఉంటే కర్నూలు జిల్లాకు కేవలం రూ.50 వేల కోట్లు కేటాయిస్తే సాగునీరు త్రాగునీరు ప్రాజెక్టులన్ని పూర్తి అవుతాయని అయిన ఈ ప్రభుత్వం పట్టించు కోవడంలేదని ఆయన మండిపడ్డారు. స్వాతం త్రం వచి 78 ఏళ్ళు అయిన గ్రామాలలో త్రాగునీరు లేక పోవడం సిగ్గుచేటు అన్నారు. హంద్రీనీవా నీటిని ముఖ్యమంత్రి సొంత జిల్లా కుప్పం కు తరలించడం వలన కర్నూలుకు రావలసిన 80 వేల ఎకరాల సాగునీరు నిలిచిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు రక్షణ కల్పించే విధానాలు అమలు చేయాలి, లేక పోతే మరింత ఉధృత పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు. వేదావతి, గురురాఘవేంద్ర, గుండ్రేవుల, ఆర్డీఎస్ కాలువలు ఇంకా పూర్తి కానప్పటికి జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు నోరు మెదపడంలేదని ఆయన విమర్శించారు. చేతకాని వారిగా ఎమ్మెల్యే ఉన్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆలూరు వేదావతి ప్రాజెక్టు నిధులు తీసుకురావడానికి టిడిపి పార్టీలో నాయకుడు లేడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన రెండు గంటల పాటు తీవ్రఅంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహానాదారులు తీవ్రవ ఇబ్బందులు పడ్డారు. సిపిఐ నాయకులు మునాఫ్, లెనిన్‌బాబు, మద్దిలేటిశెట్టి, రాజాసాహెబ్, కారుమంచి, ఇరుపాక్షి, వీరేష్, కృష్ణమూర్తి, శ్రీనువాసులు, సురేంద్రకుమార్, నబిరసూలు, నాగేం ద్రయ్య, కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమన్న పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



**పత్తికొండ,డిసెంబరు 10,ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజాసాహెబ్, మాజీ జిల్లా కార్యదర్శి యు.కారుమంచి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పత్తికొండ అంబేద్కర్ సర్కిల: కూడలిలో ఏపి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేంద్రకుమార్ అధ్యక్షతన ధర్నా జరిగింది. వారు మాట్లాడుతు ఈ ఏడాది రైతులు సాగు చేసిన పంటలు అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, ఆశాజనకంగా పండిన పంటలకు మద్దతు ధర లభించక రైతులు తీవ్రవంగా నష్టపోవడం జరిగిందన్నారు. పత్తి పంట కింటాల్‌కు రూ.12 వేలు ఉల్లి పంట హెక్టారుకు రూ.50 వేలు, కంది పంటకు కింటాల్‌కు రూ.10 వేలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు రామాంజనేయులు, గురుదాస్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, గిడ్డయ్యగౌడ్, జోహేరాపురం కాశీ, సిద్ద లింగప్ప, రంగన్న, శ్రీనువాసులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**నందికొట్కూరు,డిసెంబరు 10,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బుదవారం జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రఘురామచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శోభారాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్‌బాబు మాట్లాడుతు ప్రతి ఒక్కరు సామాజిక సేవాగుణం కలిగి ఉండాలని, హక్కులు కోసం పోరాడి భాధ్యతలు సక్రమంగా నిర్వహించడం ద్వారా లింగ సమానతను సాధించవచ్చు అని వారు తెలిపారు. అధ్యాపకులు చంద్రహాస్, కోర్టు సిబ్బంది మనోహార్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మొలగవల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభం



**ఆలూరు,డిసెంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, ఎంపి లక్ష్మణ్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య బుధవారం ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతు రైతు కూలీ సామాన్య ప్రజల అభివృద్ధికి గ్రామాలు స్వయంగా ముందుకు రావాల్సిన అవసరాన్ని వివరించారు. పాఆర్టీ రాజకీయాలను పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సమిష్టిగా పని చేయాలని, గ్రామీణ ప్రగతి కోసం ఐకమత్యమే రపధాన వక్తి అని ఆయన సూచించారు. అభివృద్ధి పనులు ఎవరు చేసిన అది గ్రామానికే మేలు అవుతందని, అందువల్ల ప్రతి ఒక్కరు కలిసి పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూపేష్, సిపిఐ మండల కార్యదర్వి రామాంజనేయులు,చంద్రకాంత్‌రెడ్డి, బసాపురం గోపాల్, టిడిపి మాజీ మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, సిపిఐ మాజీ సీనియర్ నాయకులు ఎర్రిసస్వామి, పల్లి శ్రీరాములు, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూల రామాంజనేయుల పాల్గొన్నారు.

## 12న శ్రీ కాలబైరవస్వామి జన్మాష్టమి



**నందికొట్కూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన శ్రీ కాలభైరవస్వామి జన్మాష్టమి పురస్కారించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు రాముడుస్వామి (భైరవస్వామి) తెలిపారు. మిడుతూరు మండలం భైరాపురం గ్రామంలో వెలసిన శ్రీకాలభైరవస్వామి జన్మధిన సంధర్భంగా ఉదయం ఏడు గంటల నుండి స్వామివారికి అభిషేకాలు, హోమములు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని, మధ్యాహ్నం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏన్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## తోటి మిత్రునికి చేయూత



**వెలుగోడు,డిసెంబరు 10,ప్రభాతవార్త:** తమతో పాటు చదువుకున్న తమ తోటి మిత్రుడు వెంకటేశ్వర్లు కు మిత్ర బృందం రూ.33 వేలు ఆర్థిక సమాయం అంధించారు. బుదవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉనన్నత పాఠశాలలో కొక్కెఎంచ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో తన కుడికాలు కోల్పోయాడు. అనుకోని ఈ విషాద సంఘటనతో కుటుంబం తీవ్ర ఇబ్బందులో పడ్డారు.ఈ నేపసథ్యంలో వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–2007 పదవ తరగతి చదివిన స్నేహితులు మానవత్వంతో ముందుకు వచ్చారు. ఆశోక్, పవన , ఇనయతుల్లా, రవూఫ్ తదితర మిత్ర బృందం కలిసి రూ.33 వేలు అందజేశారు. కేవలం డబ్బు అంధించడమే కాకుండా మేము ఉన్నాము. నీవవు ఒంటరరి కాదు అంటూ మానసికంగా కూడా అండగా నలిచారు. ఈ సంధర్భంగా స్నేహితులు మాట్లాడుతు కష్టాల్లో ఉన్నప్పుడు పక్కన ఉండడమే నిజమైన స్నేహామన్నారు. వెంకటేశ్వర్లు తిరిగి నిలబడేలా మా వంతు సమాయం ఎల్లప్పుడు ఉంటుందని వారు పేర్కొన్నారు. అలాగే భవిషత్తులో చికిత్స, కృత్రిమ కాలు అమరిక వంటి విషయాలలో కూడా సహాకరిస్తామని తెలిపారు.

## క్రిస్మస్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఆత్మకూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** పట్టణంలో సీయోను ప్రార్థన మందిరం నందు బుధవారం పట్టణ ఆల్ డినామి నేషన్స్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాస్టర్ పేతురు మాట్లాడుతూ గత 18 సం వత్సరములుగా క్రిస్మస్ మహోత్స వ కార్యక్రమంలో భాగంగా యునైటెడ్ క్యాండి లైట్ సర్వీస్ కార్యక్రమమును బ్రదర్ శీలం శేషు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈనె ల డిసెంబర్ 17 వ తేదీ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా బిషప్ సత్య ప్రకాష్ నంద వాక్యోప దేశం అందించారు ఈ కార్యక్రమానికి ఈటె స్వామి దాసుగారు రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏ సి టి సి మాజీ అధ్యక్షులు ఆర్ఆర్ సంజీవ రాజు మరికొంతమంది అధికారులు హాజరవుతున్నట్లు వివరించారు అనేకమంది ప్రజలు భక్తిశ్రద్ధలతో హాజరుకావాలని కోరారు. స్థానిక సంఘ కాపరి సి రమేష్, పాస్టర్ భూపాల్ రెడ్డి, బద్రునాయక్, పాస్టర్ సురేష్ పాస్టర్ చెన్నయ్య, పాస్టర్ అశోక్ ,పాస్టర్ సుధాకర్, పాస్టర్ సాల్మన్,ఇమ్మానుయేలు, ఓబులేసు, పాల్గొన్నారు

## రసాయన ఎరువులతో నేలలు నిర్జీవం



**చాగలమర్రి, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడడం, పురుగుమందుల పిచికారితో నేలలు తమ స్వభావాన్ని కోల్పోవడంతో పాటు పర్యావరణ సమతుల్యతను దెబ్బతిస్తున్నాయని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మల్లెవేముల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధిక ఎరువులు వాడడం వల్ల వాటిద్వారా కలిగే నష్టాల గురించి రైతులకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన దర్శిమాత బచావో అనే అంశంపై ప్రతిపంచాయితీ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు సమతుల్య ఎరువుల వాడకంపై వివరించడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుపద్దతుల ద్వారా అధిక రసాయనిక ఎరువులు వాడడం తగ్గించి నేల ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి తగ్గువపెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి




**నందికొట్కూరు,డిసెంబరు 10,ప్రభాతవార్త:** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని యు.టి.ఎఫ్.నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్తానిక రెవిన్యూ కార్యాలయం వద్ద నంది కొట్కూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.ఈ సంధర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిన్నరాజు మాట్లాడుతు 2010కి ముందు నియామకము జరిగిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉపాద్యాయులు శని,ఆది,వారాలు పని చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, ఆ పనిభారాన్ని తగ్గించాలని, ఆప్షనల్ సెలవులు, స్తానిక సెలవులు వాడుకునే వెసులుబాటు కల్పించాలని, మూల్యాంకన భారం, మార్కుల అప్‌లోడ్ చేయాలనడం తగ్గించాలని, ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 12 నెలల జీతం ఇవ్వాలని, 2003 డిఎస్సీ వారికి పాత పెన్సన్ అమలు చేయాలి, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలి, పిఆర్‌సి అమలు, 30శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీలు వేయరాదన్నారు. తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.యుటిఎఫ్ నాయకులు మనోహార్, వెంకటేశ్వర్లు, జగదీష్, నాగేశ్వరరావు, శివ, శ్రీనువాసులు, చిన్నరాజు పాల్గొన్నారు.

## తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలి

**రుద్రవరం, డిసెంబరు 10, ప్రభాతవార్త :** విఆర్ఏల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. విఆర్ఏల సంఘం నాయకులు మాట్లాడుతూ ఏపీ విఆర్ఏల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తమ నాయ్యమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న మంగళగిరి సీపీఎల్ఏ కార్యాలయం వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని సంబంధించిన వినతిపత్రాన్ని రుద్రవరం మండల విఆర్ఏల సంఘం నాయకులు తహశీల్దార్‌కు అందజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న విఆర్ఏలకు తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఏలుగా నియమించాలని అర్హులకు 70శాతం ప్రమోషన్లు కల్పించడంతోపాటు మరణించిన విఆర్ఏల కుటుంబాలకు కారుణ్యనియామకాల చేపట్టాలని డిమాండ్ చేశారు. రూ.10,500లు చాలిచాలని వేతనాలతో ఇబ్బందిపడుతున్న తమగోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను కోరుతున్నామన్నారు. విఆర్ఏల సంఘం గౌరవ అధ్యక్షులు దేవదానం, అధ్యక్షులు వుశేన్‌బాషా,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కోశాధికారి శ్రీనివాస్,విఆర్ఏలు పాల్గొన్నారు.

## వాసాపురం దేవాలయంలో వైభవంగా వెంకటేశ్వరస్వామి మాలధారణ

**రుద్రవరం, డిసెంబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రుద్రవరం అప్పనపల్లె సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వెంకటేశ్వరస్వామి మాలాధారణ వైభవంగా ధరించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వారనాసి గోపిశర్మ మాట్లాడుతూ వాసాపురం వెంకటేశ్వరస్వామి మాలాధారణ సుమారు 15 మంది భక్తులు ధరించారన్నారు. వీరంతా 21రోజుల పాటు అర్ధమండలదీక్ష అత్యంత భక్తిశ్రద్దలతో కఠినమైన నియమ నిష్టలతో స్వామివారిని అరాధిస్తారని తెలిపారు. మాలాధారణ సందర్భంగా ఆలయంలో స్వామివారికి విశేష అలంకరణలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాలాధారణతో ఆలయంలో గోవిందనామ స్మరణతో ఆలయమంతటా మారుమోగింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం




**కర్నూలు విద్య, డిసెంబరు 10, ప్రభాతవార్త:** క్లస్టర్‌యూనివర్సిటిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అధ్యక్షతన నీతిశాస్త్ర విభాగం అధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి మాట్లాడుతూ కీ.శ.1215లో ఇంగ్లాడ్‌లో హక్కుల మాగ్నాకార్టా మొదటిసారిగా ప్రకటించారని ఆ తరువాత గ్లోరియస్ రెవాల్యూషన్, ఫ్రెంచి విప్లవం, రష్యా విప్లవం తదితర ఉద్యమాలు హక్కుల కోసం జరిగాయన్నారు. 1948 డిసెంబరు 10న ప్రపంచ మానవహక్కుల సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతిసంవత్సరం ప్రపంచమంతా మానవహక్కుల దినోత్సవం జరుపు కుంటున్నారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ జే హేమంత్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.ఫకృన్నీసా బేగం, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎన్ వెంకటస్వామి, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యానేరం




**చాగలమర్రి, డిసెంబరు 10, ప్రభాతవార్త:** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని అలా బాల్యవివాహాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపివో తేజేశ్వరీ, తహశీల్దార్ విజయకుమార్, ఎంపీడివో తాహేర్ వుశేన్ తెలిపారు. బుదవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాల్యవివాహాల నిరోధక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహలు నిర్మూలించడానికి అధికారులు కలిసికట్టుగా బాధ్యతాహితంగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రతిగ్రామంలో కౌమారదశకు వచ్చిన బాలికలను గ్రామస్థాయి బాల్యవివాహనిరోధక అధికారులు అంగన్‌వాడీ, విఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. బాల్యవివాహల వల్ల జరిగే అనర్థాలు వారికి తెలపాలన్నారు. సిపివో దర్గాయ్య బాలిక సంరక్షణ బాల్యవివాహల నిర్మూలన, చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్యవివాహలను సమిష్టిగా నిర్మూలనకు కృషిచేద్దామని ప్రతిజ్ఞచేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీల, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ విజయబారతి, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, విఆర్‌వోలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## 14న గుంటూరులో మాలల ఆత్మీయ సమావేశం



**బనగానపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఈనెల 14 గుంటూరులో జరిగే మాలల ఆత్మీయ కార్యక్రమం జయప్రదం చేయాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి బుధవారం పిలుపునిచ్చారు. పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దస్తగిరి మాట్లాడుతూ ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ కార్మికశాఖ మంత్రి జి వివేక్, మాలమహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకటరావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి అరుణ్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో మాలల భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తారని తెలిపారు. నంద్యాల జిల్లా నుండి మాలమహానాడు నాయకులు, మాల ఉద్యోగులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మాలమహానాడు కార్యదర్శి మారం నాగరాజు, రాయలసీమ అధ్యక్షులు జి మద్దిలేటి, జిల్లా కార్యదర్శి కేశవుడు, పాల్గొన్నారు.

## పాలమర్రి పాఠశాలను తనిఖీచేసిన ఎంఈఓ సుభాన్

**పగిడ్యాల, డిశంబరు 10,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం కొత్త పాలమర్రి ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను పలుప్రశ్నలు అడిగి సామాధానం రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థినీ, విద్యార్థులపట్ల ఉపాధ్యాయలు ప్రత్యేకమైనా శ్రద్దతీసుకని విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థినీ విద్యార్థులపై దృష్టిసారించి మంచి ఉత్తీర్ణత శాతం సాధించేందుకు కృషిచేయాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షంషాద్, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ సూచించారు.

## అగ్నిబాధితులకు నిత్యావసర సరుకుల పంపిణి



**మహానంది, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి మహానందికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కొమ్మొద్ది ఉమాదేవి అందజేశారు. రెండురోజుల క్రితం ఈశ్వర్‌నగర్ కాలనీకిచెందిన నాగరాజు క్రిష్ణవేణిల పూరిగుడిసె విద్యుత్ ప్రమాదం వల్ల కాలిబూడిద అయింది. ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు బట్టలను అందజేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పక్కా గృహ నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. టీడీపీ నాయకులు స్వామిరెడ్డి, పద్మజ, పటాల శ్రీను, అదిలక్ష్మి పాల్గొన్నారు.

## బాలికలకు దుప్పట్లు పంపిణిచేసిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:** బీసీ రాజారెడ్డి తల్లితండ్రులు కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల దంపతుల జ్ఞాపకార్థం బుధవారం బీసీ బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో చేపట్టారు. బనగానపల్లె పరిధిలోని వివిధ ప్రభుత్వ హాస్టళ్ళల్లో 1000 మంది బాలికలకు ఉచితంగా దుప్పట్లను పంపిణి చేశారు. చలికాలం దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వ హాస్టల్‌ల్లో ఉంటూ 6 నుండి డిగ్రీ వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు రూ.3.50 లక్షలు విలువచేసే నాణ్యమైన దుప్పట్లును అందజేశారు. ఈసందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్ళల్లోని విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందన్నారు. మధ్యాహ్నభోజన పథకానికి హాస్టల్ విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం సన్నబియ్యం అందజేయడం విశేషంఅన్నారు. కొంతమంది విద్యార్థుల కొరకు నావంతు చేయూతగా దుప్పట్ల పంపిణి చేశామన్నారు. ప్రతిఒక్కరికి జ్ఞానంతోపాటు లోకజ్ఞానం ఎంతో ముఖ్యమన్నారు. చదువు జ్ఞానాన్ని నేర్పిస్తే సమాజం లోకజ్ఞానం నేర్పిస్తుందన్నారు. సమాజంలో జరుగుతున్న ఘటనలు నిత్యం గమనిస్తు మంచిచేడుల పట్ల అలోచన చేస్తు ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు పెద్దల పట్ల గౌరవంగా మెలగాలన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిఒక్కరు దినపత్రికలను చదవడం అలవాటుగా నేర్చుకోవాలన్నారు. చదువులో ఎకు ్కవశాతం బాలికలు రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. తల్లిదండ్రలను ఆశలను అడియాశలు చేయకుండా ఉన్నత విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రుల కలలను నేరవేర్చడంతో పాటు మీ బంగారు భవిష్యత్తు బాటకు వేసుకోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. ఒకప్పుడు ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు ఉండేవి కాదని అలాంటి సమయంలో చాల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో చదివి కూడ ఎంతో మంది ఉద్యోగాలు సాధించడంతో పాటు వ్యాపార రంగాల్లో కూడ ఉన్నతస్థానాల్లోఉన్నారన్నారు. బనగానపల్లె మార్కెట్‌యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి, హెచ్ఎం ప్రముఖ కవి ఇనాయతుల్లా, గజల్ గాయకుడు మహమ్మద్ మియా,ఉప సర్పంచ్ బురానుద్దిన్, భానుముక్కల సొసైటి చైర్మన్ అబ్దుల్ కలాం, నె హ్రుస్కూల్ హెచ్ఎం కమాల్‌తేజా రెడ్డి, ఎన్‌సిసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జిఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళిక



**పత్తికొండ,డిసెంబరు 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి పఠన–గణన నైపుణ్యాలకు హామీ 75 రోజుల ప్రణాళికను రూపొంధించింది. ఇందులో బాగంగా పత్తికొండ పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాథ మిక పాఠశాలలో ఉపాధ్యాయుడు మారుతి విద్యార్థు లకు ప్లే బేస్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులకు అంకెలను నేర్పుతున్నారు. ఆయన మాట్లాడుతు ఆటల ఆధారిత అభ్యసనం ద్వారా విద్యార్థులు చురుకుగా, ఉత్సాహంగా అనందంగా నేర్చుకుంటారని భాష మరియు అక్షరాస్యత అభివృద్ధి జరిగి వారి సమగ్ర అభివృద్ధికి దోమాదం చేస్తుందని ఆయన తెలిపారు.

## కర్నూలు వద్దు..ఆదోని ముద్దు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రెండో ముంబాయిగా పేరుగాంచిందని కాలానుగుణంగా పరిశ్రమలు మూతపడడంతో పట్టణంలో ఉపాధి కోల్పోతున్నారని జిల్లా వస్తే ఉపాధి వస్తుందని నియోజకవర్గాలు కూడా అభివృద్ధి చెందుతాయని కర్నూలు జిల్లా వద్దు ఆదాయం వద్దని అన్నారు. జిల్లా సాధించేంతవరకు ఉద్యమాల ఆపబోమని ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు ఉదయం జిల్లా సాధన కోసం ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేపట్టారు. అనంతరం పురవీధుల గుండా తిరుగుతూ బందు ధర్నా చేశారు. బీమాస్ కోడలెందు టైర్లు కాల్చడం జరిగింది. పట్టణంలో ఎక్కడికక్కడ వ్యాపారస్తులు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ దుకాణాలు మూసివేశారు. ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని బంద్ దిగ్విజయం చేశారు. :టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు నాయకుడు టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు మారుతి నాయుడు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ. టిడిపి నాయకులు కార్యకర్తలు. బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. :వైసీపీ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి. దీక్షా శిబిరం దగ్గరకు వచ్చి సంపూర్ణ మద్దతును తెలిపారు ఆయనతోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు. వైసిపి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు. టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ. జనసేన ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు. బిజెపి నాయకులు ప్రజాసంఘలా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బందును సంపూర్ణంగా విజయవంతం చేశారు. బందుకు పట్టణ ప్రజలందరూ సంపూర్ణంగా దుకాణాలను మూసేశారు.

## సిఎం ఆదేశాలంటే..(లెక్క) లేదా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** మేమింతే.. మార మంతే..! అన్న చందంగా వారి వ్యవహార శైలి ఉంది. మద్యం పాలసీలో ప్రభుత్వ నిబంధలను అమలు చేయాల్సిన అధికారులు కాసుల కోసం షాపుల, బెల్టుషాపులు నిర్వాహకులతో ఒప్పందాలు కుదుర్చుకొని, కుమ్మక్కువుతున్నారన్న విమర్శలున్నాయి. బెల్టుషాపులు పెట్టుకో.. నెల మామూళ్లు ఇచ్చుకో అనే రీతిన కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఆ శాఖాధికారులు పనితీరు ఉందన్న విమర్శలు ఉన్నాయి. సివిల్ పోలీసులు అదే దారి పట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్, సివిల్ పోలీసులకు నెల మామూళ్లు ఇవ్వాలన్న సాకుతో బెల్టుషాపుల నిర్వాహకులు క్వార్టర్ పై రూ బ్రాండ్ ని బట్టి రూ.30 నుంచి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. నెల మామూళ్లు ముడుతుండడంతో నియంత్రించా ల్సిన అధికారులు కిమ్మనడం లేదు. అంతి మంగా మందుబాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. వైసీపీ పాలనలో ప్రభుత్వమే మద్యం విక్రయాలు జరిపిన నేపథ్యంలో మందుబాబుల నుంచి ఏ విధమైన వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రస్తుతం అదే పరిస్థితి కనిపిస్తోంది. పాలకులకు తెలిసినా మిన్నకుండిపో తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ వర్గాలకు వాటాలు వెళుతున్నాయేమోనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రతి దుకాణం నుంచి మామూళ్లు.? :** కర్నూలు జిల్లా లో ప్రతి మద్యం దుకాణం నుంచి ఎక్సైజ్ అధికారులు నెల మా మూళ్లు వసూలు చేస్తున్నారన్న విమ ర్శలు ఉన్నాయి. ఒక్కో మద్యం దుకాణం నుంచి ఏకంగా నెలకు వేల రూపాయలు దాకా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో హోదాలను బట్టి పంపకాలు జరుగుతున్నట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. ఒక్కో బెల్టు దుకాణం నుంచి వేల దాకా వసూలు చేస్తున్నట్లు ఆ వర్గాల్లోనే గుసగు సలు వినిపిస్తున్నాయి.కర్నూలు జిల్లా కి సంబంధించి వందల సంఖ్యలో మద్యం దుకాణాలు ఉండగా.. సగటున నెలకు మామూళ్ల రూపంలో ఎక్సైజ్ శాఖకు రూ.లక్షల్లో దాకా మద్యం దుకాణాలు, బెల్టుషాపులు నిర్వాహకులు ముట్ట జెబుతున్నట్లు ఆ వర్గాలే బాహాటంగా చెప్పుకుంటున్నాయి.

**సివిల్ పోలీసులదీ అదే దారి..! :** మద్యం పాలసీ నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉంది. ఆ శాఖ అధికారులు ఆ బాధ్యతను విస్మరించి నెల మామూళ్లకు ఒప్పందాలు కుదుర్చుకున్నారన్న ఆరోపణలు నేపథ్యంలో. సివిల్ పోలీసులు బెల్టు దుకాణాలపై కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలున్నాయి. ఎక్సైజ్ అధికారుల బాటలోనే సివిల్ పోలీసులు అదే దారిని ఎంచుకున్నారన్న విమర్శలు వినిపి స్తున్నాయి. ఒక్కో మద్యం దుకాణం నుంచి మండల కేంద్రాల్లో, పట్టణాల్లో రూ. వేలల్లో మామూళ్లు దండుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బెల్టు వ్యాపారుల చేతివాటం.! :** మద్యం దుకాణాల నిర్వహణలో మద్యం పాలసీ నిబంధనలకు తూట్లు పొడిచినా... ఎమ్మార్పీ కంటే అదనంగా బెల్టు షాపులకు విక్రయించినా. అటు ఎక్సైజ్ అధికారులు, ఇటు పోలీసు అధి కారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్త వన్న ధీమాతో మద్యం దుకాణాల నిర్వాహకులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల పరిధిలో ఇబ్బడిముబ్బడిగా బెల్ట్ షాపులు నిర్వహించుకునేందుకు నిర్వాహకులే తెరతీశారు. ఒక్కో బెల్ట్ షాపు నిర్వహణ, మద్యం సరఫరా చేసినందుకుగాను వేలల్లో బెల్ట్ షాపుల నిర్వాహకుల నుంచి వసూలు చేసినట్లు సమాచారం. కొత్తగా బెల్ట్ షాపు పెట్టుకోవాలంటే... ఆ మద్యం దుకాణం నిర్వాహకులకు మామూళ్లు ముట్టజెబితేనే మద్యం సరఫరా చేసేలా ఒప్పందాలు కుదు ర్చుకున్నట్లు తెలుస్తోంది. కర్నూలు జిల్లా లో పెద్ద ఎత్తున బెల్ట్ షాపులు ఏర్పడి నట్లు తెలుస్తోంది.

**తనిఖీలకు మంగళం..! ;** ఎమ్మార్పీలకే మద్యం విక్రయించాలి.. బెల్ట్ షాపుల నియంత్రణ, నిర్దేశించిన సమయం లోనే దుకాణాలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. నెల మామూళ్ల ఒప్పందం నేపథ్యంలో తనిఖీలకు (మద్యం మత్తులో) జోగుతూ మంగళం పాడారన్న విమర్శలు ఉన్నాయి. పర్మిట్ రూమ్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రతి మద్యం దుకాణం వద్ద అన ధికారికంగా పర్మిట్ రూంలు వెలిశాయి. వీటి నియంత్రణను గాలికి వదిలేశారు. ఆకస్మిక తనిఖీలు... డకాయ్ ఆపరేషన్లకు చెల్లుచీటీ పాడారు. మద్యం దుకాణాల నిర్వహణ గాడి తప్పడానికి కాసుల వ్యవహారమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ వ్యవహారాలన్నీ చక్క దిద్ది ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా పాలకులు, జిల్లా యంత్రాంగం ఏ మేరకు దృష్టి సారిస్తుందో చూడాలి.

**బెల్టు షాపుతో పాటు మద్యం దుకాణం సీజ్ చేస్తాం.. :** జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు జిల్లా వ్యాప్తంగా నియోజక వర్గాల్లోని పట్టణాల్లో, మండలంలో, పల్లెల్లో బెల్టు షాపులను నియంత్రించడానికి ఎక్సైజ్ శాఖ విస్తృతంగా దాడులు చేపడుతున్నాం. అధికారులు అందుబాటులో ఉంటూ నియంత్రణకు తమవంతు కృషి చేస్తున్నాం. బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. మద్యం దుకాణాల పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు షాపులతో పాటు మద్యం దుకాణం కూడ సీజ్ చేయడం జరుగుతుంది.

# వైసీపీ కోటి సంతకాల సేకరణ ముగింపు..!



**కోడుమూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త ః** ప్రైవేట్ ఉద్యమాన్ని వ్యతిరేకితిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వైసీపీ ప్రజా ఉద్యమంలో భాగంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ముగింపు పలికారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాలల్లో వైసీపీ నాయకత్వంలో సాగిన కోటి సంతకాల పత్రాలను ఇక్కడకు తీసుకువచ్చారు. వీటిని ఊరేగింపుగా కోడుమూరు నుంచి కర్నూలు వైసీపీ కార్యాలయంకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త,అసెంబ్లీ ఇంచార్జ ఆదిమూలపు సతీష్‌లు ప్రసంగించారు. గత 18 నెలల కూటమి ప్రభుత్వ వైఫల్యాలతో అంతటా ప్రజలు విసుగుచెందుతున్నారన్నారు. వైద్య విద్యను వ్యాపారంగా మార్చుకునేందుకు కూటమి ప్రభుత్వం అమలుపర్చే కుట్రలను వైసీపీ వ్యతిరేకించి ఈ ఆలోచనను తక్షణమే విరమించు కోవాలని లక్ష్యంతో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం విజయవంతం చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సేకరించిన కోటి సంతకాల ప్రతులను ఈ నెల 17వ తేదిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందజేస్తున్నట్లు తెలియజేశారు. అధికారం కోసం కూటిమి పార్టీ సూపర్ సిక్స్ పథకాల అమలుల్లో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, గూడూరు మండల్లాల వైసీపీ నాయకులు బరుసు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ బి.రమేష్ నాయుడు,క్రిష్టారెడ్డి,లాయర్ ప్రభాకర్, మాదుల, లింగమయ్య, లింగన్న, రాఘవేంద్ర, శివరాముడు, సోమన్న, హనుమంతు, శ్రీను, కట్టెల శ్రీను, కర్ణ, వీర, వెంకటరావు, సూరి, దొర, రవిశంకర్, గూడూరు మండల కన్వీనర్ సోమశేఖరరెడ్డి, తులస్సీ రెడ్డి, పులిరాజు, నరసింహులు, పొలకల్ ప్రభాకర్‌రెడ్డి, గూడూరు జడ్పీటీసీ సభ్యులు మౌలాలి, మండల కన్వీనర్ రామమద్దిలేటి, కర్నూలు జడ్పీటీసీ సభ్యులు ప్రసన్న, సోంబాబు, సి.బెళగల్ మండల వైసీపీ నాయకులు ఎస్.ఎం భాష, ఆకుల లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె భీమయ్య కుటుంబానికి అండగా ఉంటాం..!



**మంత్రాలయం, డిసెంబరు 10, ప్రభాతవార్త;** మంత్రాలయం పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు గుడిసె భీమయ్య కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు వరదరాజులు అన్నారు. బుధవారం భీమయ్య అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు భీమయ్య కుటుంబాన్ని వారు పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. భీమయ్య కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని నాయకులు తెలిపారు. వీరి వెంట ఎంపీటీసీ వెంకటేష్, రాజన్న, మిడికిలదిన్నె రఘు, నతానియేలు, రఘు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైసీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడికి గాయాలు



**మద్దికెర, డిసెంబరు 10, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేలపాడు వెంకటేశ్వర్లు గుంతకల్ నుంచి మద్దికెరకు వస్తుండగా వేర్ హౌస్ దగ్గర ద్విచక్ర వాహనం స్కిడ్ కావడంతో కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. సా ్థనిక గుంతకల్‌లోని ఆసుపత్రికి తరలించగా, అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. బుధవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వెంకటేశ్వర్లను పరామర్శించి మెరుగైన చికిత్సలు అందించాలని డాక్టర్లకు సూచించారు. వెంకటేశ్వర్లు గాయపడడంతో అభిమానులు కర్నూలుకు తరలివెళ్లి పరామర్శించారు.

## కరాటే బాలికలకు చాలా అవసరము



**కోవెలకుంట్ల, డిసెంబరు 10, ప్రభాతవార్త :** సమాజము రాను రాను హింస పెరుగుతున్న నేపద్యములో కరాటే బాలికలకు చాలా అవసర మని సిఐ హనుమంతునాయక్ అన్నారు. డిశంబరు 7వ తేదిన షిలోరియో కోవెలకుంట్ల కరాటే అసోషియేషన్ అద్యర్యంలో బనానపల్లెలో ఏర్పాటు చేసిన ఏపి షిటోరియో కరాలటే పోటీలు 2005 ముగిశాయి ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మాజీ సర్పంచు బిసి రాజారెడ్డి బహుమతులను అంది చేశారు. వాటిని బుదవారము సిఐ హనుమంతు నాయక్ పంపినీ చేసి వారికి అబినందిస్తు రాబోవు కాలంలో బాలికలకు కరాటే చాలా ఉపయోగకరముగా ఉంటుందని చెప్పారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్-4 ఇన్‌చార్జిగా..



**మంత్రాలయం, డిసెంబరు 10, ప్రభాతవార్త;** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్-4 ఇన్‌చార్జిగా మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన మేకల బంగారయ్యను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మేకల బంగారయ్య మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా నాటి బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎస్.నాగరాజు 2012 నుంచి బీజేపీ కార్యకర్తగా ప్రారంభమైందన్నారు. మొదటిసారి మంత్రాలయం మండల ప్రధాన కార్యదర్శిగా, మంత్రాలయం అసెంబ్లీ కో కన్వీనర్‌గా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా, రాష్ట్ర యువకిసాన్ సమితి కన్వీనర్‌గా రెండు సంవత్సరాలు, ఒంగోలు జిల్లా చీరాల అసెంబ్లీ, విస్తారక్‌గా పని చేశారు. తనను బీజేపీ ఓబీసీ మోర్చా రాయలసీమ (కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి) జిల్లాకు ఇన్‌చార్జిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధు, మా అధ్యక్షులు గోపి శ్రీనివాస్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కునిగిరి నీలకంఠ, కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, పరోక్షంగా సహకరించిన బీజేపీ, ఓబీసీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## వక్రికెట్ పోటీలలో ఎంపికైన టీచర్లకు ప్రత్యేక శిక్షణ



**పగిడ్యాల, డిసెంబరు 10, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మండల స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహిం చారు. ఈ నేపథ్యంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయి నీలకు మండల స్థాయిలో త్రోబాల్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఎంపికైన క్రికెట్ జట్టుకు డివిజన్ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనేందుకు స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో బుధవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ ప్రారంభించారు. ప్రత్యేక శిక్షణ పొందిన క్రికెట్ జట్టు డివిజన్ స్థాయిలో ప్రథమస్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రికెట్ జట్టు సభ్యులు, క్రీడాశ్రీ తోకలపీతాంబరెడ్డి, శివ టీచర్లు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్ ఎదుటనే సెల్ఫీతో అత్మహత్య యత్నము?



**నంద్యాల, డిసెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ ఎదుటనే ముస్లీం మహిళ షమీం సెల్ఫీ వీడియో తీసి అక్కడనే అత్మహత్యయత్నము చేసుకున్న సంఘటన కళ కళం రేపుతుంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల ఫరూక్ నగరు కు చెందిన షాబీర్ అనే వ్యక్తి గతంలోతప్పుడు కేసులో ఇరుకొని సబ్ జైలు రిమాండుకు వెళ్లడము జరినట్లు తెలుస్తోంది. సభ సైలులో ఉన్న షాబీర్ తమ విడిపిస్తానని తనకు రాజకీయ పలుకుబడి ఉంది అని నంద్యాల పట్టణంలో నబీ నగర్‌కు చెందిన హుశేని అనే వ్యక్తి వీరి వద్ద నుండి రూ 5లక్షలు తీసుకొన్నాడని సమాచారము. కొన్ని రోజుల తర్వాత షాబీరు సాదారణ బెయిల్‌పై విడుదల కావడము జరినట్లు సమాచారము. తర్వాత తాను చెల్లించిన 5లక్షలు తిరిగి వెనక్కు ఇవ్వాలని హుశేను బాదితులు అడుగడము జరిగింది. నేను డబ్బులు మీకు ఇవ్వను మీరు ఎవరికైన చెపుకొండి నాకు రాజకీయపలుకుబడి బలంగా ఉంది మీరు నన్నేం చేయ్యలేరు. అనిచెప్పడము జరిగిందని బాదితురాలు చెప్పారు. ఇదే విషయమైనంద్యాల పోలీసు పిజిఅర్‌యస్ కి బాదితులు వెళ్లి యస్‌పికి పిర్యాదు చేశారు. నంద్యాల యస్‌పి సాకుకూలంగా స్పందించి ఈ కేసు ఒకట పట్టణ పరిదిలో ఉంది కాబట్టి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌కి పోన్ చేసి ఈ కేసును త్వరగా న్యాయం చేయమని చెప్పడము జరిగిందని బాదితులు వాపోయారు.కానీ వన్టౌన్ పోలీసులు ఈ కేసు గురించి పట్టించుకోవడము మానేసి బాదితురాలినే అవమానించారని సమాచారము ఈ అవమానమును భరించలేక బాదితురాలు సెల్ఫీవీడియో తీసుకుని అత్మహత్యయత్నానికి ప్రయత్నము చేసింది. అత్మమత్య ప్రయత్నము చేసిన మహిళను చిక్తిస నిమిత్తం నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించడము జరిగింది. తమకు ఎలాగైన న్యాయం చేయాలిని వుశేని అనే వ్యక్తి నుంచి ప్రాణహనీ ఉందని అతని నుంచి కాపాడి తమ డబ్బులు తమకు ఇప్పించాలని బాదితురాలు మీడియాకు వేడుకుంది.

**పోలీసుల వివారణ :** నంద్యాలటౌన్ కు చెందిన షీమీం ఫాబీరు బార్య నంద్యాల పిజిఅర్‌యస్ నండు ఫిటీషనంలో నంద్యాల నడవగడ్డ వీదిక చెందిన వుశేని అనేవ్యక్తి తనకు ఇవ్వవలసిన దాదాపు 400000ఇవ్వకుండా ఇబ్బదిపెడుతున్నాడని అ మొత్తాన్ని ఇప్పించాలని పిర్యాదు చేశారు. ఈ పిర్యాదు మేరకు విచారణలో బాగంగా 9వ తేదిన సాయంత్రము షమీం మరియు వుశేనిను స్టేషన్‌కు పిలిపించి విచారించగా సదరు విషయం సివిల్ వివాదము అని తెలిసింది. పిర్యాదుదారులు ఇచ్చిన పిటీషన్‌పై చట్టపరమైన విచారణ కొనసాగుతోనది పిటిషన్‌లో పేర్కొన్న విషయాలపై నేరం నిరూపితమైతే సంబంధిత ప్రతివాదిపై చట్టప్రకారము తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఘటనలో పిర్యాదుదారాలికి ఎలాంటి అసభ్యప్రవర్తన చేయలేదు కేవలము అమెకు డబ్బులు ఇప్పంచలేదనే ఉద్దేశ్యంతో నే ఈవిదముగా చేసిందని అమెను పోలీసు స్టేషన్‌లో కూర్చొబెట్టి పూర్తిగా మర్యాదపూర్వకముగా అమె సమస్యపై విచారణ చేయడము జరిగిందని సిఐ సుదాకరరెడ్డి వివరణ ఇచ్చారు.

## ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులకు అవగాహన



**రుద్రవరం, డిసెంబరు 10, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో ఏపీఎంఐపి జిల్లా ప్రాజెక్టు అధికారి కె శ్రీనివాసులు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు ఉద్యాన పంటలు సాగుచేస్తున్న రైతులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు.అధికారులు రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడితో గరిష్టంగా 10 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలు అందించడం జరగుతుందని వారు తెలిపారు. కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి తమపేర్లు నమోదుచేసుకోవల్సిందిగా తెలిపారు. వందశాతం సబ్సిడిపై అయిల్‌ఫాం మొక్కలు సరఫరా చేస్తున్నామని కావాల్సిన రైతులు ఉద్యానశాఖాధికారిని సంప్రదిం చాలని తెలిపారు. రైతులు మొక్కజొన్నకు ప్రత్యామ్నాంగా కూరగాయాల సాగుచేపట్టాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారిని సుమతి, విస్తరణ అధికారులు రాజు, ఫహిమా తబస్సుం, విలేజ్ అగ్రికల్చర్ సాల్మన్, ఫణి, రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉద్యానపంటలను పరిశీలించిన హార్టికల్చర్ అధికారి



**నందవరం, డిసెంబరు 10, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నందవరంలో ఉద్యానపంటలు వేసిన రైతుల పొలాలను ఎమ్మిగనూరు హార్టికల్చర్ అధికారి శ్రీవాణి పరిశీలించారు. రైతులు వేసిన బొప్పాయి, మిరప, వాటర్ మెలూన్ ప్రస్తుత చలివాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత ్తల గురించి రైతులకు వివరించారు. బూడిద తెగులు, మచ్చ తెగులు, వైరస్ ఉధృతి తగ్గించడానికి సలహాలు, సూచనలు ఇచ్చారు. మల్చింగ్ సాగుకి ఉద్యానశాఖ తరుపున ఒక హెక్టారుకు రూ.20 వేలు సబ్సిడి వస్తుందన్నారు. దీని వల్ల చీడపీడలు కలుపు నివారణ ఖర్చులు తగ్గి నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యానసహాయకులు కాజా, రైతులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో గూడూరు జట్టు విజయం



**గూడూరు,డిసెంబర్ 10, ప్రభాతవార్త ః** ఈ నెల 9వ తేదిన కర్నూలులో జరిగిన అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలల్లో గూడూరుకు చెందిన జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినులు విజయం సాధించారు. ఈ క్రీడలల్లో మొత్తం 12 జట్లు పాల్గొనగా వీటిలో గూడూరు విద్యార్థినులు ఆటల్లో ప్రతిభను కనబర్చి పోటీల్లో గెలుపొందారు. ఈ పోటీలకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడంతో జట్టు విజయం సాధించడంతో పాఠశాల అద్యాపక బృందం అభినందించి సన్మానం చేశారు. అలాగే అంతర్ జిల్లా పోటీలల్లో గూడూరు విద్యార్థినులు రానించడంపై పాఠశాల ప్రధానోపాద్యాయులు,స్థానిక టీడీపీ నాయకులు సులేమాన్ అభినందించి ఆ తరువాత విజేతలను సత్కరించారు.

## వేరుశనగపంటకు జిప్సం వాడితే దిగుబడి పెరుగుతుంది



**వెల్దుర్తి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** వేరుశనగపంటకు జిప్సం వాడితే పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, ఏఓ అక్బర్‌బాష తెలిపారు.మండలంలోని రామళ్లకోట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంం ్థ(ఆత్మ)వారి ఆధ్వర్యంలో మండలవ్యవసాయాధికారి అక్బర్ బాష అధ్యక్షతన బుధవారం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగపంటకు పూతదశలో ఎకరానికి 200 కేజీల చొప్పున జిప్సం తప్పనిసరిగా వాడాలన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మిగతా పంటలను సాగుచేయాలన్నారు. సమగ్ర సస్యరక్షణ చర్యల్లో భాగంగా రైతులు లింగాకర్షణ బుట్టలు జిగురు అట్టలు వేపనూనె పిచికారి వంటి పద్దతులను పాటించాలని కోరారు. అగ్రిమెంటు ఒప్పందం ద్వార మాత్రమే పొగాకు సాగుచేయా లని రైతులను కోరారు. పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, ఏఓ అక్బర్‌బాష, వ్యవసాయ విస్తరణా ధికారి అజయ్‌భార్గవ్, వీఆర్వో వెంకటేశ్వర్లు, సిబ్బంది తనూజా, రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓపీ స్క్రీనింగ్‌ను ప్రారంభించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



**ఆదోనిలీగల్, డిసెంబరు 10, ప్రభాతవార్త;** ఆసుపత్రిలో ప్రారంభించిన ఆర్‌ఓపీ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సత్యవతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని డీఈఐసీ ఆదోనిలో ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాంలో భాగంగా ఆర్‌ఓపీ స్క్రీనింగ్ సేవలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యంగా బరువు 2 కేజీల కంటే తక్కువ ఉన్న శిశువులకు, 34 నెలల కంటే ముందే పుట్టిన పిల్లలకు నెలలోపు రెటినోపతి ఆఫ్ ప్రిమెచ్యురిటీకి సంబంధించి స్క్రీనింగ్ జరిపే కార్య క్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి నెలలో 2వ, 4వ బుధవారాల్లో నిర్వహిస్తామన్నారు. ప్రతిఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు, ఆర్‌బీఎస్‌కే పీవో డా.ఉమ మల్లేశ్వర ప్రసాద్, డాక్టర్ నవీన్, మేనేజర్ ఇర్ఫాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల సాగులో సలహాలు పాటించాలి



**హొలహర్వి, డిసెంబరు 10, ప్రభాతవార్త;** పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలలినన ఏఓ జిలానీబాషా అన్నారు. బుధవారం మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని సూచించారు. సేంద్రియ ఎరువులతో చీడ, పీడ తెగుళ్ల నివారించవచ్చన్నారు. సాగుచేసిన పంటలను రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకో వాలన్నారు. పంటల నమోదు చేసుకున్న రైతులకే పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు అందు తాయని తెలిపారు. మిరపలో వైరస్ తెగులు రాకుండా వైరస్ కలుగజేసే తామర పురుగుల నివారణకై ఎకరాకు 10 చొప్పున నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేరుశగ పురుగు నివారణ కోసం వేపనూనె పిచికారి చేయాలన్నారు. తిక్క ఆకు మచ్చ తెగులు నివారణ కోసం ప్రొపికొనజోల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## ఆదోని బంద్‌కు మద్దతు తెలిపిన వైఎస్సార్సీపీ శ్రేణులు



**ఆదోనిటౌన్, డిసెంబరు 10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో బుధవారం చేపట్టిన ఆదోని బంద్‌కు వైఎస్సార్సీపీ శ్రేణులు మద్దతు తెలిపారు. వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదోని జిల్లా కావాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షులు దేవా, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, శ్రేణులు అందరూ కలిసి బైకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ ప్రజలతో పాటు మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల ప్రజల కోరిక కావునా తక్షణమే జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఆదోని జిల్లా సాధనకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆదోనిని జిల్లా చేయకుండా కాలయాపన చేయడం తగదన్నారు. ఆదోని జిల్లా సాధించేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పర నారాయణ, ప్రచార అధ్యక్షులు పరిగెల నారాయణ, ప్రధాన కార్యదరి ్శతాయన్న, గంగాధర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసోబు, నాయకులు తార్నాక్, ఇర్ఫాన్‌బాషా, మల్లి, ఎరుకల రమేష్, కోదండ, లక్ష్మన్న, సద్దాంబాషా, హనుమంతు, శంకర్, అర్జున్, కృష్ణ, వెంకటేష్, అంజి, వాసీం పాల్గొన్నారు.



## కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో జాబ్ మేళా



**కర్నూలు విద్య, డిసెంబరు 10, ప్రభాతవార్తః** క్లస్టర్ యూనివర్శిటి పరిధిలోని కెవిఆర్ మహిళా కళాశాల నందు బుధవారం త్రోప్ టెక్ కేరీర్ సోల్యూషన్స్ వారు ఇంజనీర్ ట్రైనీ పోస్టుకు నిర్వహించిన జాబ్ డ్రైవ్ నందు 43 మంది పాల్గొనగా 18 మంది ఎంపికైనట్లు క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటరెడ్డి, జేకేసీ సమన్వయకర్త డా.ఎస్ మహబూబ్ బాష తెలిపారు. ఇందులో కంపెనీ హెచ్‌ఆర్ ఎస్ వీరా, చెన్నకేశవ, జేకేసీ మెంటార్స్ కే ఈశ్వర్, స్వర్ణలత పాల్గొన్నారు.

## అక్రమంగా డంప్ చేసిన ఇసుక సీజ్ చేసిన అధికారులు

**హొళగుంద, డిసెంబరు 10, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో వ్యాపారం కోసం అక్రమంగా డంప్ చేసిన ఇసుకను ఎస్ఐ దిలీప్‌కుమార్, ఆర్ఐ మహేష్, వీఆర్వోలు నాగరాజు, సూరాంజనేయులు సీజ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ముద్దటమాగి గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి అవసరం లేకపోయినా అక్రమంగా ఇసుకను తరలించి, డంప్ చేసుకున్న విషయాన్ని తమదృష్టికి వచ్చిందన్నారు. మండంలో ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులకు ఎర్రగోటి అంజి విరాళం



**దేవనకొండ, డిసెంబరు 10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని అయ్యప్పస్వామి దేవాలయానికి దేవనకొండ గ్రామానికి చెందిన ఎర్రగోటి అంజి ఆలయ అభివృద్ధి పనులకు రూ.50,116 విరాళంగా అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళం అందించారు. అయ్యప్పస్వామి మాల ధరించిన అయ్యప్పస్వాములకు, శివస్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, రాత్రి అల్పాహారం ఎర్రగోటి అంజి కుటుంబ సభ్యులు నిర్వహించారు. జెడ్పీటీసీ కిట్టు, నాగేష్, వేణుగోపాలరావు, వీరేష్‌రెడ్డి, రాముడు, గోవిందు పాల్గొన్నారు.

**ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ :** మండలకేంద్రమైన దేవనకొండలోని అయ్యప్పస్వామి దేవాలయంలో పడిపూజ కార్యక్మం బుధవారం ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. అలాగే గ్రామంలోని పురవీధులగుండా అయ్యప్పస్వామి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేణుమహారాజ్, ఆలయ కమిటీ సభ్యులు జెడ్పీటీసీ కిట్టు, వీరేష్‌రెడ్డి, చిట్టెం నాగేష్, వేణుగోపాలరావు, రాజశేఖర్, రాముడు, గోవిందు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపండి : పాదిగింటి నాగరాజు



**ఆత్మకూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రతిఒక్కరూ క్రీడల్లో ప్రతిభ చూపించి ఉద్యోగ అవకాశాలు పొంది కుటుంబాలకు ఆసరగా ఉండాలని విజయవాడ జనం లో మనం స్వచ్చంద సేవా సంస్థ చైర్మన్ పొదిగింటి.నాగరాజు తెలిపారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆహ్వాన వాలీబాల్ క్రీడలకు ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం మంచి క్రీడా పాలసీలను ఏర్పాటు చేసిందని ప్రతిఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అలాగే ఆరోగ్యంగా కూడా ఉండవచ్చన్నారు. రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా మొదటిసారి వాలీబాల్ ఇండోర్ స్టేడియం ఆత్మకూర్ లో చూస్తున్నామని క్రీడాకారులకు ఇండోర్ వాలీబాల్ ఏర్పాటు చేసిన ఘనత శ్రీశైలం ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి దక్కుతుందని తెలిపారు.క్రీడాకారులకోసం తనవంతు సహాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. క్రీడాకారుల కోసం అనుక్షణం తపిస్తున్న ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ రాత్రి 2 గంటల వరకు జరిగాయి. ఈ ఫైనల్ మ్యాచ్లో మొదటి మరియు రెండవ బహుమతి కోసం తాండ్రపాడు మరియు ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ టీం తలపడగా మొదటి బహుమతి తాండ్రపాడు టీం గెలిచి 12,000 బహుమతి అందుకున్నారు. రెండవ బహుమతి 7000 ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ టీం గెలిచింది. మూడవ బహుమతి 5000 విజయవాడ టీం గెలుపొందింది.క్రీడాకారులకు బోజన హాస్టల్ వసతి ఏర్పాటు చేశారు.రానున్న రోజుల్లో ఆత్మకూర్ స్టేడియం లో క్రీడాకారులకు జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ రమేష్ ,సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ ,మాజీ మండల టీడీపీ అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి ,రాష్ట్ర మైనారిటీ సెల్ నాగూర్ ఖాన్ ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ ఎన్టీఆర్ కెవికె స్టేడియం ఇంచార్జి జునైద్ బాషా వాలీబాల్ కోచ్ నిమ్మి.కృష్ణ యాదవ్ టాటా బాషా ,ఆత్మకూర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**బండిఆత్మకూరు, డిసెంబరు 10, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలో నేషనల్ హైవే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే చాల గ్రామాల్లో నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. అయితే ఏ కోడూరు గ్రామంలో దళిత రైతులు ఎన్నోసంవత ్సరాలుగా సాగుచేసుకుంటున్న భూములకు నష్టపరిహారం చెల్లించకుండా పనులు ప్రారంభించడం నోటికాడి కూడు తీయడం బాధకరమని ప్రజాసంఘాల నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కోడూరు గ్రామంలో ఏళ్ళతరబడి పేదలు భూములను సాగుచేసుకుంటున్నారని వారికి నష్టపరిహారం అందేలా అధికారులు చూడాలన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని అనేక సార్లు జిల్లా, మండల రెవిన్యూ అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేకపోవడం బాధకరం అన్నారు. జాతీయ రహదారి నిర్మాణం అభివృద్ధిని స్వాగతిస్తున్నామని పనులు అడ్డుకోవడం తమ లక్ష్యంకాదని పేద రైతులకు కోల్పోయిన భూములకు సమానంగా భూములైనా చూపించాలి. లేనిపక్షంలో నష్టపరిహారం అందించాలని కోరారు. ఈమేరకు బుధవారం ఏ కోడూరులో జరుగుతున్న జాతీయ రహదారి పనులను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈవిషయంలో అధికారులు స్పందించి భూములు కోలో ్పయిన పేద రైతులకు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సురేష్, రైతులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల ను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**: శ్రీశైలం నియోజకవర్గం లో రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే బుడ్డా**

**: ప్రాజెక్టుల నిధుల మంజూరు పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రితో సమావేశం**



**బండిఆత్మకూరు, డిసెంబరు 10, ప్రభాతవార్తః** శ్రీశైలం నియోజకవర్గం లో ప్రాజెక్టుల అభివృద్ధి కోసం రైతన్నలకు శ్రేయస్సు కోసం అలుపెరుగని ప్రజాధీనేతగా ఉంటూ నియోజకవర్గంలో ప్రాజెక్టులు చెరువులు వంటకాలవలపై నిధులు మంజూరు పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు తో బుధవారం శ్రీశైలం నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టుల అభివృద్ధి సమస్యలపై ముఖాముఖిగా సమావేశ మయ్యారు. శ్రీశైలం నియోజకవర్గం ప్రాజెక్టులను చెరువులను పంట కాలములను అభివృద్ధి చేసి రైతన్నలకు రెండు కార్ల పంటలకు సాగునీరు పుష్కలంగా అందించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఓ సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే నియోజకవర్గం లో వీఆర్ఎస్ పి ప్రాజెక్ట్, సిద్దాపురం చెరువు, వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ తోపాటు శ్రీశైలం డ్యాం భద్రత ఇతర ప్రాజెక్టులు చెరువులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల అభివృద్ధి నిధులు మంజూరు పలు కీలకమైన అంశాలు చర్చించుకున్నట్లు సమాచారం.

## నేడు పూల రథోత్సవం

**హొలహర్వి, డిసెంబరు 10, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గ్రామంలో గురువారం శ్రీ గాదిలింగేశ్వరస్వామి పూల రథోత్సవం జరగనుంది. స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం నందికోలు, కోలాట, మంగళ హారతులు నిర్వహిస్తారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి రథంపై ప్రతిష్టిస్తారు. ఆలయ పూజారులు రథోత్సవంకు పూజలు చేస్తారు. రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగి అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యధా స్థానానికి చేర్చుతారు.

## మెదేహాల్ మీదుగా కర్ణాటక బస్సు సర్వీసులు

**హొలహర్వి, డిసెంబరు 10, ప్రభాతవార్త;** మండలంలోని మెదేహాల్ గ్రామానికి బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో మెదేహాల్ గ్రామస్తులు మంత్రాలయం, బళ్లారి బస్సులు మెదేహాల్ గ్రామం మీదుగా నడపాలని బళ్లారి డిపో మేనేజర్‌ను కోరారు. గ్రామస్తుల విన్నపం మేరకు బళ్లారి నుంచి మంత్రాలయం బస్సులు మెదేహాల్ మీదుగా నడుపుతామని హామీ ఇచ్చారు. బుధవారం బళ్లారి-మంత్రాలయం బస్సు మెదేహాల్ మీదుగా రావడంతో గ్రామస్తులు హర్ ్షం వ్యక్తం చేశారు.. బస్సుకు పూజలు చేసి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామపెద్దలు సురేంద్ర, నల్లన్న, బసవరాజు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో శుభ్రత పాటించాలి - కలెక్టర్ డా.సిరి

: బస్టాండ్, డార్మెటరీ, టాయిలెట్లు, త్రాగునీటి కేంద్రాల్లో శుభ్రతపై సూచనలు..
: స్త్రీ శక్తి పథకం ప్రయోజనాలపై ప్రయాణికుల స్పందన తెలుసుకున్న కలెక్టర్







**కర్నూలు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** కర్నూలు ఆర్టీసీ బస్ స్టాండ్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా అన్ని విభాగాల్లో శుభ్రత పాటించాలని ఆర్టీసీ అధికారులకు ఆమె ఆదేశించారు. రిజర్వేషన్ కౌంటర్లు, టాయిలెట్లు, డార్మెటరీ, త్రాగునీటి కేంద్రాలు, షాపులు, హోటళ్లు, నిఘా మరియు భద్రతా విభాగాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. బస్టాండ్ ప్రవేశ ద్వారం వద్ద పై కప్పు పెచ్చులు ఊడిపోవడాన్ని గమనించిన ఆమె, ప్రమాదాలు జరగకుండా తక్షణ మరమ్మతులు చేయాలని ఆదేశించారు. టాయిలెట్ల మెయింటెనెన్స్‌పై కొన్ని సూచనలు చేస్తూ, ఎంట్రన్స్ వద్ద డోర్ ఏర్పాటు చేయాలని, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర డార్మెటరీ శుభ్రత సంతృప్తికరంగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డార్మెటరీ సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని, శుభ్రతలో రాజీ ఉండకూడదని ఆమె పేర్కొన్నారు. హోటల్‌లో అల్పాహారం చేస్తున్న ప్రయాణికులతో మాట్లాడి నాణ్యత, ధరలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. అధిక ధరలు, నాసిరకం నూనె వాడకంపై హోటల్ యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు. డిపోలోని నిఘా మరియు భద్రతా విభాగాలను సంపూర్ణంగా పరిశీలించిన కలెక్టర్, డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ ద్వారా జరుగుతున్న తనిఖీలను పరిశీలించారు. డిపో ప్రవేశద్వారం వద్ద తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌ను గమనించి వెంటనే మూసివేయాలని, పరిసరాల్లోని డ్రైనేజ్‌ను వెంటనే శుభ్రం చేయాలని ఆర్‌ఎంకి ఆదేశించారు. డీజిల్ నిల్వ కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, డీజిల్ సాంద్రత, ఉష్ణోగ్రతను స్వయంగా తనిఖీ చేస్తూ ఇంధన నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకం ప్రయోజనాలను ప్రజలు ఎలా పొందుతున్నారో తెలుసుకునేందుకు కలెక్టర్ కర్నూలు-నంద్యాల సర్వీస్ బస్సులో ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని, బస్టాండ్‌లోని సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రయాణికులు తెలిపారు. తనిఖీలకు ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ ఓ ఉద్యమం లా సాగింది : కాటసాని



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పాణ్యం నియోజకవర్గం లోని ప్రజల నుండి 60వేల సంతకాల పత్రాలను తమ స్వగృహం నుండి నంద్యాల జిల్లా హెడ్ ఆఫీసుకు బొలెరో వాహనంలో జెండా ఊపి సాగనంపిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని తెలిపారు.వైయస్ జగన్ ఆదేశాలమేరకు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందికోటి సంతకాల సేకరణ ఓ ఉద్యమం లా పాణ్యం నియోజకవర్గంలో చేశామని అన్నారు.ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపించిందనీ, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతికంగా ఈ సంతకాల పోరాటం చేశామని తెలిపారు. ఈ సంతకాల పత్రాలను ఈనెల 15వ తేదీ గవర్నర్ కు అందజేస్తామన్నారు.యువతకు నిరుద్యోగ భృతి కోసం యువత మేలుకో కార్యక్రమం కూడా చేశాం.ఎన్నికల్లో 25లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు..మా హయాంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చామనీ గుర్తు చేశారు.ప్రవేటు రంగం లో 22కెవి సబ్ స్టేషన్ లో వైస్సార్సీపీ కి చెందిన సానుభూతి పరులను తీసేసి వారిని ఆకలి కడుపులతో కొట్టారని తెలిపారు.మంచీ మందు ఇచ్చి తాగండి అని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటు. కూటమి హయాంలో గ్రామల్లో మద్యం ఎరులై పారుతుందనీ ఎద్దేవా చేశారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి పై అబండాలు వేయడం తగదనీ వైస్సార్సీపీ నాయకులకు పనులు చేయొద్దన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రమాణం చేసిన వారే ఇలా మాట్లాడటం బాధాకరం అని తెలిపారు.పాణ్యం నియోజకవర్గం ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపిన కాటసానిఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉడుములపాడు వద్ద మదరసా నిర్మాణం

: ఎంఎల్ఏ కోట్ల సౌకర్యాలకు రూ లక్ష విరాళం
: మైనారిటీ పురోగతికి మద్దతిస్తానని హామీ



**డోన్, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఉడుములపాడు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన నూర్-ఉల్-ఇస్లాం మద్రసా ఫౌండేషన్ నిర్వహించిన ప్రత్యేక సమావేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మద్రసా విద్యా సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు కోసం లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ప్రాంతంలోని మైనారిటీ విద్యా పురోగతికి ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తానని, విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతం కావడానికి తాను అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా మద్రసా ఇమామ్ ప్రత్యేక దువా నిర్వహించారు. ప్రాంత ప్రజల అభివృద్ధి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, సమాజంలో శాంతి-సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు. అలాగే విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి అల్లాహ్ మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, సేవ చేసే శక్తి ప్రసాదించాలని దువాలో ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు దాదా బాబా అన్వర్ భాష, రఫీ, దస్తగిరి, అజీజ్, ఇజాజ్ , జాకీర్, తదితరులు పాల్గొన్నారు

## 25 క్వింటాళ్ల పత్తి దగ్ధం..!

- రూ.2.50లక్షల ఆస్థినష్టం



**గోనెగండ్ల, డిశంబరు10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలువాల గ్రామంలో వడ్ల యల్లయ్యకు చెందిన పత్తి పంటకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని దాదాపు 25 క్వింటాళ్ల పత్తి పంట దగ్ధమైంది.రూ.2.50లక్షల ఆస్థినష్టం జరిగింది.బాధితుడు వడ్ల యల్లయ్య తెలిపిన సమాచారం మేరకు తనకు ఉన్న ఏడు ఎకరాల పొలంలో పత్తి సాగు చేశాడు.దాదాపు 25 క్వింటాళ్ల పైగానే పత్తి దిగుబడి వచ్చింది.సీసీఐ అమ్మకం జరిపేందుకు గాను ఈ నెల 17న రిజిస్టర్ చేసుకున్నాడు.అయితే పత్తి కొంత తేమగా ఉండటంతో బుధవారం పత్తిని తన ఇంటి ఆరుభయట ఉదయం ఆరవేశాడు.అయితే మధ్యహ్నం సమయంలో ప్రమాదవశాత్తు ఆరవేసిన పత్తిపై నిప్పురవ్వలు పడ్డాయి.దీన్ని గుర్తించే లోపు మంటలు వ్యాపించి పత్తి దగ్ధమైంది.దీన్ని గమనించిన ఆ ప్రాంతవాసులు మంటలను ఆర్పివేశారు.ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలిపోతుండటంతో రైతు యల్లయ్య బోరున విలపించాడు.దాదాపు రూ.2.50లక్షల ఆస్థినష్టం వాటినట్లు తెలిపారు.ప్రభుత్వం ఆదుకోవాలని యల్లయ్య ,గ్రామ రైతులు కోరుతున్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**క్రిష్ణగిరి,డిసెంబర్10, ప్రభాతవార్త :** మండల పరిదిలోని తొగర్చేడు గ్రామానికి చెందిన రైతు బోయ ఎరుకల రాజశేఖర్(37) అనే రైతు అప్పుల బాధ తాళలేక తన ఇంటిలో ఉరి పోసుకొని మరణించినాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రాజశేఖర్ తనకున్న 6ఎకరాల పొ లంతోపాటు 4ఎకరాల గుత్త పొలం తీసుకొనివ్యవసాయం చేస్తున్నాడు.ఈ సంవత్స రం వరి,మొక్కజొన్న పంటలు సాగుచేశాడు.పంటలో నష్టం వచ్చి పెట్టుబడులు కూడ చేతికి అందలేదు ఏటికికాయేడు అప్పులు పెరిగి పోవడంతో 10,2500వేల అప్పులు అయి నాయి.ఈ అప్పుతీరే మార్గం కనిపించక పోవడంతో తీవ్రమనస్తాపం చెంది తన ఇంటిలో స్తంభానికి ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడినాడు.బుధవారం రోజు భార్య మంగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.

# అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఆగదు

- ప్రభుత్వం కర్నూలు జిల్లాకు రూ.50 కోట్లు కేటాయించాలి



**ఆస్పరి,డిసెంబరు 10,ప్రభాతవార్త:** అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరను ప్రభుత్వాలు కల్పించక పోతే పోరాటం ఆగదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రమైన ఆస్పరిలో బుధవారం రోడ్ల ధిగ్బంధన నిరసన కార్యక్రమం జిల్లా కార్యదర్శిశ గిడ్డయ్య ఆధ్వర్యంలో బస్టాండు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు వేలాది మంది రైతులు, పార్టీ కార్యకర్తలు, ట్రాకర్లతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రోడ్లను దిగ్బంధించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా రామకృష్ణ మాట్లాడుతు రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లు ఉంటే కర్నూలు జిల్లాకు కేవలం రూ.50 వేల కోట్లు కేటాయిస్తే సాగునీరు త్రాగునీరు ప్రాజెక్టులన్ని పూర్తి అవుతాయని అయిన ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. స్వాతం త్రం వచి 78 ఏళ్ళు అయిన గ్రామాలలో త్రాగునీరు లేక పోవడం సిగ్గుచేటు అన్నారు. హంద్రీనీవా నీటిని ముఖ్యమంత్రి సొంత జిల్లా కుప్పం కు తరలించడం వలన కర్నూలుకు రావలసిన 80 వేల ఎకరాల సాగునీరు నిలిచిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు రక్షణ కల్పించే విధానాలు అమలు చేయాలి, లేక పోతే మరింత ఉధృత పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు. వేదావతి, గురురాఘవేంద్ర, గుంద్రేవుల, ఆర్డీఎస్ కాలువలు ఇంకా పూర్తి కానప్పటికి జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు నోరు మెదపడంలేదని ఆయన విమర్శించారు. చేతకాని వారిగా ఎమ్మెల్యే ఉన్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆలూరు వేదావతి ప్రాజెక్టు నిధులు తీసుకురావడానికి టిడిపి పార్టీలో నాయకుడు లేడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన రెండు గంటల పాటు తీవ్రఅంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహానాదారులు తీవ్రవ ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మునాఫ్, లెనిన్‌బాబు, మద్దిలేటిశెట్టి, రాజాసాహెబ్, కారుమంచి, ఇరుపాక్షి, వీరేష్, కృష్ణమూర్తి, శ్రీనువాసులు, సురేంద్రకుమార్, నబీరసూలు, నాగేం ద్రయ్య, కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిస్కారానికి ప్రతి మూడు మాసాలకు ఒక సారి గ్రీవెన్స్



**నంద్యాల, డిశంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి :** విభిన్న ప్రతిబావంతులు సామాజికంగా అర్థికంగా రాజకీయాల్లో రాణించేందుకు ప్రభుత్వం చేస్తున్న కీషిలో ప్రతి ఒక్కరు బాగస్వాములవ్వాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. బుదవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాల్లో66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిబావంతుల దినోత్సవము సందర్భముగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టరు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో శిబిన్న ప్రతిబావంతుల సంక్షే శాఖ చైర్మన్ గడుపూటి నారాయణస్వామిమ్మడి జిల్లా విబిన్న ప్రతిబావంతుల సంక్షేమ అదికారి రయిజ్ ఫాతిమా డిఆర్డిఎ పిడి శ్రీధరరెడ్డిపెట్కూరు సీఈఓ వేణుగోపాల్ జిల్లా ఎంప్లాయిమెంటు అదికారి కళ్యాని జిల్లా నైపుణ్య అదికారి శ్రీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ సదాణ ప్రానీకం విబిన్న ప్రతిబావంతులు అనే తారతమ్యము లేకుండా సమాజములో ప్రతి ఒక్కరు సమాన అవకాశాలతో ఎదగాలనే ఉద్దేశ్యముతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. డిశంబరు 3వ తేదిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విభిన్నప్రతిబావంతుల శ్రేయస్సుకోసం ఇంద్రధనుస్సు పథకాన్ని ప్రారంబించారని గుర్తు చేశారు. విబిన్న ప్రతిబావంతులలో అపారమైన త్రిబ ఉందని దాన్నిఇ సరైన దారిలో వినియోగించుకుంటే జీవతములో మరింత ఎత్తులకు చేరుకోవచ్చని అమె అన్నారు. విద్యాపరమైన క్రీడా పరమైనా వారిక ప్రత్యేక ప్రోత్సాహముఅందిస్తున పలితముగా అందుల క్రికెట్ టోర్నమెంటులో రాష్ట్రానికి చెందినక్రీడాకారులు అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని చెప్పారు.ఈ స్థాయికి తీసుకొచ్చేందుకు పాత్ర వమించిన తల్లిదండ్రులకు ప్రత్యేకమైన దన్యవాదాలు తెలిపారు. విబిన్న ప్రతిబావంతుల బ్యాక్‌లాగ్ భర్తి రెగ్యులర్ నియమాకాల్లో వారికి ప్రదాన్యత కల్పించాలన్నా విజ్ఞిప్తిపై పరిశీలన జరుగుతుందని చెప్పారు.భవిత కేంద్రాలకు వచ్చే చిన్నారులు తల్లిదండ్రులకు నైపుణ్యశిక్షణలు అందించి ఉపాది అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రవేటు కంపెనీలు నిర్వహించే జాబ్ మేళాల్లో విబిన్న ప్రతిబావంతులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యోగులలో బదిలీల విషములో పారదృకత పాటిస్తామని సర్టిపికెట్ పున:మూల్యాంకన కోసం ప్రభుత్వ వైద్యాశాలకు తరచూ రావాల్సి వస్తున్న సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రౌండుఫ్లోర్‌లోనే కంప్లైంటు బాక్సు ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. విబిన్న ప్రతిబావంతుల సమస్యల పరిస్కారం కోసం మూడు నెలలకు ఒక సారి ప్రత్యేక గ్రీవెన్సు సెల్ నిర్వహించి అందులో వచ్చిన పిర్యాదులను వేగంగా పరిస్కారిమస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చే విబిన్న ప్రతిబావంతుల సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తామన్నారు. సంభందిత శాఖసిబ్బంది పిజిఅర్‌యస్‌వద్దే విదులు నిర్వహించేలాచర్యలు తీసుకుంటామని వెళ్లవిబిన్న ప్రతిబావంతులకు వేగంగా సేవలు అదేలా చర్యలు తీసుకోవడముతో పాటు ఉద్యోగిగా పని చేస్తున్నవ వారికి ఫీల్డు సర్వేబాద్యతల నుంచి మినహాయింపు కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహం కల్పించాలనే సంకల్పముతో రాష్ట్ర ప్రభుత్వంహౌస్ ఫర్‌అల్ పథకాన్ని ప్రారంబించిందన్నారు. గ్రామీన ప్రాంతాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు కేటాయిస్తునట్లు చెప్పారు నందికోట్కూరు నియోజకవర్గంలోని దేవాదాయ శాఖభూమిలో కేటాయించిన 450ప్లాట్ల సమస్యనుత్వరితగతిన పరిస్కారిస్తామని తెలిపారు. ప్రత్యేక సెలవులు ప్రత్యేక వాస్ రూమ్స్ ర్యాంపులు ఏర్పాటలు వంటి అంశాలపై కూడా త్వరిత చరన్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలో దివ్యాంగుల భవనము ఏర్పాటు వంటి వరాలు ఉన్నన్లు తెలిపారు. నెలకు రూ 6000 పెంచను డయాలసిస్‌పేషంట్లకు 10000 మంచానికే పరిమితమైన వారికి రూ 15000 మొదటి తేదీననే అందిస్తున్నదని చెప్పారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 50,200 మంది మద్దతు : మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన రచ్చబండ కోటీ సంతకాల సేకరణకు బనగానపల్లె నియోజకవర్గంలో 50,200మంది మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పట్టణంలో బుధవారం వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ద్వారా ఆయన ప్రతులను జిల్లా కేంద్రానికి తరలిస్తున్న వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్య క్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు భూమా కిశోర్‌కుమార్‌రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి హాజరుకాగ మండల పరిషత్ అధ్యక్షులు మానస వీణా, మండల వైసీపీ అధ్యక్షులు సన్నల జనార్థన్‌రెడ్డి, కోవెలకుంట్ల మండల పార్టీ కన్వీనర్ బివి నాగార్జున్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి అక్తర్ జాహిద్ వుశేన్, వైసీపీ రాష్ట్ర విభాగం కార్యదర్శి అంబటి రవి కుమార్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి ఈశ్వర్ నాయక్, వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ ఎస్టీ విభాగ కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్, బనగానపల్లెపట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఫైజ్, నియోజకవర్గ పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షుడు సి ప్రసాద్‌రెడ్డి, కోవెలకుంట్ల మండల యువజన ఉపాధ్యక్షులు రామభూపాల్‌రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు అనిల్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, భానుముక్కల సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ శ్రీనివాసులు, 6 వార్డు మెంబరు కె నూరి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటీ సంతకాల సేకరణ వినతి పత్రాలు జిల్లా పార్టీ కార్యాలయానికి..



**ఆళ్లగడ్డ, డిసెంబరు 10, ప్రభాతవార్తః** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వినతిపత్రాలు బుధవారం ప్రత్యేక వాహనం ద్వారా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశంలో పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతికేక ఉద్యమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు ఆళ్లగడ్డ నియోజక వర్గంలో నిర్వహించిన కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తిగా విజయవంతం అయిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 70 వేల మంది ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాలు చేశారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు భూమా కిశోర్‌రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గుట్లూరు సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు డాక్టర్ శీలం సురేంద్రారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన.. శ్రీశైలం చైర్మన్



**శ్రీశైలం ప్రాజెక్ట్ డిసెంబర్ 10, ప్రభాతవార్త :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బుధవారం నాడు రాష్ట్ర సచివాలయంలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీ స్వామి వార్ల శేష వస్త్రమును మరియు లడ్డు ప్రసాదమును అందజేసి శ్రీశైలంలోని సమస్యల గురించి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలంలో తిరుమల తరహాలో డీఎస్పీ స్థాయి అధికారితో విజిలెన్స్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీశైలంను తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలంలోనీ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు.

## వైద్య విద్య పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా అందాలి



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 10ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 43వ వార్డు, ఇందిరాగాంధీ నగర్ లో నిర్వహించిన వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి పాల్గొని వైద్య విద్యను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవాలని ప్రజలతో కలిసి సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్య విద్య పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రైవేటీకరణ వల్ల సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతారనీ, కూటమి ప్రభుత్వం వైద్య విద్య ను ప్రైవేట్ పరం చేయకుండా అందరం కలిసికట్టుగా పోరాడాలని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం వైఎస్ఆర్సీపీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 43వ వార్డు కార్పొరేటర్ మునెమ్మ, మల్లి, శేఖర్, రాధికమ్మా, వహిదా, షఫీ, రాజేష్, మోలాలి పార్టీ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం



**ఎమ్మిగనూరు రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :** పట్టణంలో వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నివాసం నందు వైయస్ఆర్సీపీ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి, సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం మెడికల్ కళాశాలకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు బుధవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద,మధ్యతరగతి విద్యార్థులు డాక్టర్స్ కావాలన్న కళతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాల తీసుకొస్తే , వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ అంటూ డ్రామాలు ఆడుతుందని ఆయన దుయ్యబట్టారు. ఇకనైనా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ ఆపాలని వారు కోరారు. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరించడానికి సహకరించిన కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, భీమిరెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, నారాయణరెడ్డి,విరుపాక్షి రెడ్డి, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## నూతన బైపాస్ ప్రారంభం కాకముందే రోడ్డు ప్రమాదం

: వాహనదారుడికి తీవ్ర గాయాలు





**ఆదోని క్రైమ్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :** ఆదోని పట్టణ శివారు నూతన బైపాస్ లో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు సురేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనేఆదోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నూతన బైపాస్ ప్రారంభం కాకముందే ఇది రెండో రోడ్డు ప్రమాదం...